నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
12 ఏప్రిల్
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



- కూటమికి తాజా సర్వే రిపోర్ట్ హెచ్చరిక
- రేషన్ మాఫియాలో 14 మంది ఎమ్మెల్యే హస్తం!
- కొత్త పింఛన్లు లేవు, 50 ఏళ్ల కు పింఛన్లు ఏవి? ఉచిత బస్సు, కొత్త రేషన్ కార్డులు ఎక్కడ.. అని నిలదీస్తున్న గ్రామీణులు
- ఉమ్మడి జిల్లాలో బెదిరింపులకు పాల్పడుతున్న రేషన్ మాఫియా.
- ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత వస్తుందని సర్వేలో తేటతెల్లం
- సూపర్ సిక్స్ హామీలపై నిలదీస్తున్న ప్రజలు
- జనాల్లోకి వెళ్ళేందుకు మాజీ సీఎం జగన్ వ్యూహం
- కూటమి నేతల మధ్య తీవ్రంగా మారిన అనైక్యత

# తీరు మారకుంటే....
# 2019 రిపీట్..!



3 లో

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తోంది. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో రాజకీయాలు ఏపీలో రాజకీయాలు ఆసక్తిగా మారుతున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వంలో నాటి సీఎం జగన్ ఉన్న వ్యతిరేకతను ఆధారం చేసుకుని కూటమి నేతలు రాజకీయం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కూటమి పాలనపై ప్రజల నుంచి మిశ్రమ స్పందన వస్తోందని పలు సర్వే సంస్థలు వెల్లడిస్తున్నాయి. గుంటూరు జిల్లాలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు నేతలు, ఇప్పుడు కూడా వైకాపా నేతల పై ఉన్న వ్యతిరేకతనే ప్రచారం చేసుకుంటూ, అభివృద్ధిని వదిలి మళ్లీ వచ్చేది మనమే అంటూ పబ్బం గడుపుకుంటూ చేస్తున్న రాజకీయాలు గుంటూరులో.కూటమి కొంప మునుగుతుందని రాజకీయ పరిశీలకు విశ్లేషిస్తున్నారు. జిల్లాలో రేషన్ మాఫియా పెట్రేగి పోతోందని విమర్శలు వెల్లి వెతుతున్నాయి. ఈ రేషన్ మాఫియా వెనుక పలువురు ఎమ్మెల్యేల హస్తం ఉన్నట్లు సర్వేలో తేలిందంటున్నారు. 11 నియోజకవర్గాల్లో రెవెన్యూ కార్యాలయాల్లో లంచాలు బాగా పెరిగాయని తేలింది. జిల్లాలో దాదాపు 90% ఎమ్మెల్యేలపై కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కార్యకర్తలను పూర్తిగా విస్మరించడం వల్లే గత ఎన్నికల్లో వైకాపా పూర్తిగా చతికిల పడిందనే విషయాన్ని తెదేపా, జనసేన, కూటమి నేతలు ఇప్పటికైనా గుర్తిస్తే మంచిదని సర్వే నిర్వాహకులు వెల్లడించినట్లు చెబుతున్నారు...

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



## నేడు ఇంటర్ ఫలితాలు..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ ఇంటర్ పరీక్షల ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. శనివారం ఉదయం 11గంటలకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను resultsbie. ap.gov.inలో ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా ఈసారి ఫలితాలు మన మిత్ర వాట్సాప్ నవంబర్ 95523 00009 ద్వారా కూడా వెల్లడించడం జరుగుతుందని చెప్పారు. వాట్సాప్ నెంబర్‌కు "హాయ్" సందేశాన్ని పంపడం ద్వారా ఫలితా లను తెలుసుకోవచ్చునని నారా లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులకు లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు.

## సాంఘిక దురాచారాలను రూపు మాపిన మానవతావాది పూలే

- ఘనంగా పూలే 199వ జయంతోత్సవ వేడుకలు
- పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు
- బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతోత్సవంలో జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, శాసన సభ్యులు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, నగరపాలక సంస్థ ఇన్చార్జి మేయరు సజీలా, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ కే మయూరితో కలసి పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గళ్ళా మాధవి మాట్లాడుతూ అనాటి సమాజంలో సాంఘీక దురాచారాలు రూపుమాపడానికి, మహిళా విద్యకు మహాత్మ జ్యోతిభా పూలే ఎనలేని కృషి చేశారన్నారు. హిందు కళాశాల సెంటరులో మహాత్మ జ్యోతిబా పూలే సావిత్ర బాయి పూలే దంపతులు విగ్రహాలను సర్కిల్ ఏర్పాటు చేసేలా రానున్న నగరపాలక సంస్థ కౌన్సిల్ లో తీర్మానం చేసి పనులు ప్రారంభించటం జరుగుతుందన్నారు. భావితరాలు బీసీల భవిష్యత్తు కోసం బీసీ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం, బీసీ పెద్దల సహకారంతో చర్యలు తీసుకుంటామన్నారు. మహాత్మ జ్యోతిభా పూలే స్పూర్తితో సమాజంలో బడుగు సామజిక వెనుకబాటుతనం రూపుమాపటానికి , బడుగు బలహీన వర్గాల గౌరవ, మర్యాదాలు కాపాడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ అనాటి సమాజంలో ఉన్న బాల్యవివాహాలు, సతీసహగమనం, అంటరానితం వంటి దురాచారాలను రూపుమాపటానికి కృషి చేసిన సంఘుసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే సావిత్ర బాయి పూలే దంపతులు విగ్రహాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు

మిగతా 3వ పేజీలో

## గుంటూరు స్వచ్ఛతకు సహకారం అభినందనీయం

- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్
- మున్సిపాలిటీకి 50 పుష్ కార్ట్ లు అందించిన తమిళనాడు మార్కంటైల్ బ్యాంక్
- ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో దాతలను భాగస్వామ్యం చేస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శనివారం గుంటూరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తమిళనాడు మార్కంటైల్ బ్యాంకు ప్రతినిధులు 50 పుష్ కార్ట్‌లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో గుంటూరు మున్సిపాలిటీని స్వచ్ఛత వైపు నడిపిస్తున్నామని, దీనికోసం ప్రత్యేకంగా కృషి చేపట్టామని అన్నారు. దాతల సహకారం, సీఎస్ఆర్ నిధుల ద్వారా మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. పుష్ కార్ట్‌లను అందించిన టీఎంబీ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గుంటూరు మునిసిపాలిటీ అభివృద్ధికి కమిషనర్ పులి శ్రీనివాసులుతో పాటు ఇతర సిబ్బంది బాగా పని చేస్తున్నారని కితాబిచ్చారు.

## వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలి- ముస్లిం సంఘాలు



తెనాలి, మేజర్ న్యూస్ : వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా తెనాలిలో ముస్లింలు శుక్రవారం మహాధర్నా నిర్వహించారు. మధ్యాహ్నం ప్రార్థనల అనంతరం వివిధ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ముస్లింలు శివాజీ చౌక్ వద్దకు చేరుకుని అక్కడ ధర్నా నిర్వహించారు. రాజ్యాంగాన్ని, మతసామరస్యాన్ని, లౌకికవాదాన్ని కాపాడాలంటూ లాలా నినాదాలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




తెనాలి, మేజర్ న్యూస్ : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పురపాలకశాఖ సంఘం కృషి చేస్తున్నాదని మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక తెలిపారు. స్థానిక శివాజీ చౌక్ వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషన్న, కౌన్సిలర్లు తోట రఘు, హరే రామ్, మున్సిపల్ ఇన్‌ఛార్జ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఉప ఖజానా కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిటిఓ



రాజుపాలెం మేజర్ న్యూస్: వార్షిక తనిఖీలో భాగంగా మండలంలోని ఉప ఖజానా కార్యాలయాన్ని పల్నాడు జిల్లా డిటిఓ కే శ్రీనివాసరావు సందర్శించి బిల్స్ చెక్ చేశారు, సీసీ ఆడిట్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఖజానా అధికారి కే శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ఉప ఖజానా కార్యాలయంలో బిల్స్ పెండింగ్ ఏమీ లేవని, సకాలంలో బిల్స్ మొత్తం క్లియర్ చేసి పంపించడం జరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు, వార్షిక తనిఖీలో భాగంగా రావడం జరిగిందని తెలిపారు, అదేవిధంగా కొత్తగా నిర్మించిన నూతన బిల్డింగ్ లో ఉప ఖజానా కార్యాలయాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిసిలు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో పారిశుద్ధ్య నివారణ చేపట్టిన కార్మికులు



నరసరావుపేట మేజర్ న్యూస్ : ఈరోజు నరసరావుపేట పట్టణంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు స్వయంగా 34వ వార్డులలో బిసి కాలనీలోని ఐ టి డి పి వారి సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా పూడిక తీయుట. చెత్త తొలగించుట. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో నడుస్తున్నారు. స్వచ్ఛ - నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మన ఎమ్మెల్యే స్వయంగా 34 వార్డ్ లోని బిసి కాలనీలో ఐ- టిడిపి వారి సహకారంతో పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు కాలువ లోని పూడిక తీసి మురుగు నీరు పారేలా చేశారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను పరిశుభ్రం చేశారు. పట్టణంలో ఎవరి వీధి వారే కాలువల పూడిక తీసే లాగా ఎవరి విధి వారే శుభ్రం చేసుకునే లాగా అక్కడ ఉన్న అధికారులు, ప్రజలు. కలిసి శుభ్రం చేసుకోవాలని కోరుకుంటూ ఎమ్మెల్యే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# 18వ శతాబ్దపు గొప్ప భారతీయ సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే



పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ : మహాత్మ జ్యోతిబా పూలే 18వ శతాబ్దపు గొప్ప భారతీయ సంఘ సంస్కర్త, విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండాలన్న మహనీయుడు అని జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) జె.వి సంతోష్ అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా.(1827-1890) పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) జె వి సంతోష్ మరియు అదనపు ఎస్పీ(ఏ ఆర్) వి. సత్తి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) జె వి సంతోష్ మాట్లాడుతూ మహత్మ జ్యోతిబా పూలే గొప్ప సంఘసంస్కర్త అని, విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండాలన్న మహనీయుడని, ఈ రోజున, గొప్ప విద్యావేత్త మరియు ఆలోచనాపరుడు అయిన మహాత్మ జ్యోతిబా పూలే ను స్మరించుకుంటున్నాం. ఆయన 1827 ఏప్రిల్ 11 వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. ఆయన దళితులు మరియు మహిళల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడారు. అంటరానితనం మరియు కుల వ్యవస్థను నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది.మహిళల విద్య కోసం ఆయన తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి 1848లో పూణేలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారు. మహాత్మ జ్యోతిబా పూలే 'సత్య శోధక్ సమాజ్' అనే సంస్థను స్థాపించి, సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి సమాన హక్కులు కల్పించాలని పోరాడారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే ప్రభుత్వం 'వ్యవసాయ చట్టం'ను ఆమోదించింది. 1888లో ముంబైలో జరిగిన ఒక భారీ సభలో ఆయనకు 'మహాత్మ' అనే బిరుదును ప్రదానం చేశారు. ఆయన రాసిన ముఖ్యమైన పుస్తకాలలో 'గులాంగిరి' మరియు 'సార్వజనిక్ సత్య ధర్మ పుస్తక్' ఉన్నాయి.ఆయన జీవితం మరియు ఆదర్శాలు నేటికీ ఎంతో మందికి స్ఫూర్తినిస్తున్నాయని ఈ రోజున ఆయన చేసిన గొప్ప కృషిని గుర్తుచేసుకోవడం మనందరి కర్తవ్యం అంటూ, ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని జిల్లా అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) జె వి సంతోష్ తో పాటు అదనపు ఎస్పీ (వి ఆర్) వి.సత్తి రాజు గారు,ఏ ఆర్ డీస్పీ మహాత్మా గాంధీ రెడ్డి ,అడ్మిన్ ఆర్ ఐ ఎం. రాజా,వెల్ఫేర్ ఆర్ ఐ ల్.గోపీనాథ్ ,ఆర్ ఎస్ ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతరానితనంపై పోరాడిన జ్యోతిరావు పూలే



వినుకొండ మేజర్ న్యూస్ : స్థానిక వినుకొండలోని మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన కులాల గురుకుల పాఠశాలలో మధ్యాహ్నం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘరాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోటా నాయక్, పిడిఎం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది సైదారావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, స్కూలు ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే నాడు అనేక అవమానాలు ఎదుర్కొని తాను విద్య నేర్చుకుని శూద్ర కులాలకు ముఖ్యంగా మహిళలకు విద్యను అందించాలని తన భార్య సావిత్రిబాయి పూలే ను విద్యావంతురాలిని చేసి, పాఠశాలలు స్థాపించడమే కాక సమాజంలో అంటరానితనము కులవివక్షతలకు వ్యతిరేకంగా, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేసి, సమాజంలో కుల నిర్మూలన జరగాలని పోరాడిన మొదటి తరం సామాజిక విప్లవ కారుడు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన గురువుగా భావించి కుల నిర్మూలన పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లారు, వక్తలు అందరూ ఆయనకు ఘనమైన నివాళులర్పించారు. అంతేగాక నేటి తరం వారిని స్ఫూర్తిగా తీసుకుని కుల నిర్మూలన పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## మహిళల విద్య కోసం పోరాడిన జ్యోతిరావు పూలే - ఎన్డీఏ కూటమి నాయకులు

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలోనే తొలి బాలికా పాఠశాలను ప్రారంభించి మహిళల విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త,సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఈరోజు ఆయన 199వ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజంలో మూఢనమ్మకాలు,అంధవిశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన బడుగు బలహీన వర్గాలకు మహాత్మా జ్యోతిరావు పూలే కొత్తదారి చూపించటంతో పాటు, చేయి పట్టి నడిపించారన్నారు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని చాటిచెప్పారని వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తీరు మారకుంటే 2019 రిపీట్..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఉమ్మడి గుంటూరు జిల్లాలో నేడు తాజా రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలల కాలం పూర్తి చేసుకుంది. వైసీపీ లక్ష్యంగా కూటమి రాజకీయ వ్యూహాలు అమలు చేస్తోంది. మాజీ సీఎం జగన్ ప్రభుత్వ వ్యతిరేకత ఆధారంగా రాజకీయం చేస్తున్నారు. త్వరలో ప్రజల్లోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు. ఇదే సమయంలో పాలనా – రాజకీయంగా తీసుకున్న నిర్ణయాల పైన కూటమి పార్టీల్లో మిశ్రమ స్పందన కనిపిస్తోంది. అయితే ఏడాది గడిచిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతున్నారని ప్రజల భావిస్తున్నారు. దీనిపై మిశ్రమ స్పందన వచ్చినట్లు తెలిసింది. పది నెలలు దాటినా ఇంకా మహిళలకు ఉచిత బస్సులు, ప్రతి మహిళకు రూ . 1500, నిరుద్యోగ భృతి, కొత్త రేషన్ కార్డులు, అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వకపోవడం వంటివి వ్యతిరేకతకు కనిపించని కారణంగా మారుతున్నాయని కొంతమంది కూటమి నేతలే చెబుతున్నారు. ఇదే సమయంలో పది నెల్లల్లో కూటమి నుంచి గెలిచిన ఎమ్మెల్యేల పైన ఒక ప్రముఖ సర్వే సంస్థ వెల్లడించిన రిపోర్ట్ లో ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి. విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. చాలా నియోజకవర్గాల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కన్నా కూటమిలో భాగస్వామి పక్షాలైన తెదేపా, జనసేన, బిజెపి నేతల మధ్య ఉన్న కలహాలు రానున్న ఎన్నికల్లో కొంపముంచుతాయని భావిస్తున్నారు. ఒక ప్రముఖ సర్వే సంస్థ ఇటీవల విడుదల చేసిన రిపోర్ట్ పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. ఎవరు, ఎప్పుడూ ఊహించని విధంగా 164 స్థానాలతో అనూహ్య విజయం సాధించిన కూటమి సీన్ ఇప్పుడు రివర్స్ గా మారిందని ఆ సర్వేలో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అనూహ్యంగా 164 సీట్లతో ఏర్పాటు అయింది. పది నెల పాలన పూర్తి చేసింది. వైసీపీ 11 సీట్లకే పరిమితం కావటంతో ఇక ఇప్పట్లో వైసీపీ కోలుకోవటం సాధ్యం కాదనే అభిప్రాయంతో కూటమి నేతలు కనిపిస్తున్నారు. ఇదిలా ఉండగా వైసీపీ నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో తమకు వచ్చిన 40 శాతం ఓట్ షేర్ ఉందనే నమ్మకంతో ముందుకు వెళుతున్నారు. కాగా, పది నెలల కాలంలో కూటమి నుంచి గెలిచిన 164 మంది ఎమ్మెల్యేల పని తీరు పైన ఒక ప్రముఖ సర్వే సంస్థ పబ్లిక్ మూడ్ తెలుసుకునే ప్రయత్నం చేసింది. ఈ సర్వే ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పది నెలల కాలం లోనే కూటమి నుంచి 71 మంది ఎమ్మెల్యేల పైన వారి నియోజకవర్గాల్లో 30 శాతం కంటే తక్కువ ఆమోదం కనిపిస్తోందని నియోజకవర్గాలను వెల్లడించింది.

**ప్రజల్లో వ్యతిరేకత**

కూటమి పార్టీలకు చెందిన 71 మంది పైన పది నెలల కాలంలో ఈ స్థాయిలో వ్యతిరేకత రావటాని కి కారణాలను సర్వే సంస్థ వెల్లడి చింది. ఇదే సర్వే సంస్థ 2019 లో వైసీపీకి ఎక్కువ స్థానాలు వస్తా యని అంచనా వేయగా.. 151 సీట్లు జగన్ పార్టీ నాడు దక్కించుకుంది. 71 మంది కూటమి ఎమ్మెల్యేలపై ప్రజా వ్యతిరేకత ఉందని సర్వేలో తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వం పరిస్థితి చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో జోక్యం చేసుకోవటం.. కొన్నిచోట్ల భూముల ఆక్రమణ, మళ్లీ ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా నేతలను మించి ఆయా నియోజకవర్గాల్లో రేషన్ మాఫియాలను ప్రోత్సహించడం, పెద్ద ఎత్తున బియ్యం అక్రమ రవాణా చేయటం వంటి అంశాలను సర్వే సమస్త గుర్తించినట్లు తెలుస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న 17 నియోజకవర్గాల్లో తెదెపా ద్వితీయ శ్రేణి నాయకులు చాలామంది అంతర్గతంగా రేషన్ మాఫియాను ప్రోత్సహిస్తున్నారనే అంశాలు వెలుగు చూస్తున్నాయి. ఈ విషయాలను కూడా సర్వే నిర్వాహకులు కూటమి సర్కార్ నేతలకు పూస గుచ్చినట్లు వివరించినట్లు తెలుస్తోంది. ఈ రేషన్ మాఫియా వ్యవహారాలను ఎవరైనా బయట పెడితే కూటమి నేతలు దాడులకు పాల్పడుతున్నట్లు కూడా సమాచారం ముఖ్యంగా పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ బియ్యం మాఫియా రెచ్చిపోతోందని ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. ఎమ్మెల్యేలు అనేక చోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారాలను సొంతంగా నిర్వహించటం పైన పెద్ద స్థాయిలో ఫిర్యాదులు వస్తున్నట్లు సర్వే రిపోర్ట్ లో వెల్లడించింది. దీంతో పాటుగా లిక్కర్, సెటిల్మెంట్స్, మైనింగ్.. ప్రతీ విషయంలో లంచాలు.. కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు వసూలు చేయటం వంటికి వ్యతిరేకతకు ప్రధాన కారణంగా సర్వేలో విశ్లేషించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న 14 మంది ఎమ్మెల్యేలపై ఇలాంటి ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయని సర్వే లో వెల్లడైనట్లు తెలుస్తోంది. తొమ్మిది మందికి పైగా ఎమ్మెల్యేలు వ్యాపారుల నుంచి వసూళ్లతో పాటుగా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి లంచా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అదే విధంగా పార్టీ కేడర్ తో దూరం గా ఉండటం తో పాటుగా గెలిచిన తరువాత పట్టించుకోవటం లేదనే కారణంగా వారితో కార్యకర్తలు దూరంగా ఉంటున్నారని చెప్పుకొచ్చారు. చాలా నియోజక వర్గాల్లో మితిమీరిన విశ్వాసంతో ఉన్న ఎమ్మెల్యేలు తమ గెలుపుకు సహకరించిన జనసేన, బిజెపి నేతలు తో పాటు సొంతంగా తెదేపా కార్యకర్తలను కూడా దూరంగా పెడుతున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి.జగన్ పాలన తిరస్కరించి.. కూటమికి పట్టం కట్టిన పది నెల కాలంలోనే ఈ స్థాయి లో వ్యతిరేకత కనిపించటం కూటమికి డేంజర్ బెల్స్ గా భావించాలని సూచిస్తున్నారు. అటు జగన్ పదే పదే ప్రభుత్వం పైన భారీగా వ్యతిరేకత ఉందని చెప్పుకొస్తున్నారు. అంతేకాకుండా త్వరలో ప్రతి నియోజకవర్గంలో తిరిగి కార్యకర్తలను కలిసి, అక్కడున్న పరిస్థితులపై విమర్శలు గుప్పించేందుకు మాజీ సీఎం వైయస్ జగన్ వ్యూహరచన రూపొందించుకుంటున్నారు. 50 సంవత్సరాలు నిండిన బిసి, ఎస్సీ ఎస్టీ, వితంతు లకు కొత్త పింఛన్లు ఇచ్చే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏమాత్రం పట్టించుకోవటం లేదని విమర్శలుకో కొల్లలుగా అంతేకాకుండా అనర్హుల పేరుతో పింఛను తొలగించడం కూడా కూటమి సర్కారులో ఉన్న భాగస్వామి పక్షాల ద్వితీయ శ్రేణి నేతల నుంచి వినవస్తున్నాయి.సంక్షేమ పథకాల అమలు విషయంలోనూ గ్రామీణ ప్రజల్లో ఎక్కువగా చర్చ సాగుతోంది. మరి..ఈ పరిస్థితిని సీఎం చంద్రబాబు.. పవన్ ఏ విధంగా సరి దిద్దుకుంటారు.. రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఆసక్తి కరంగా మారుతోంది. కూటమి పాలనలో ఉన్న వ్యతిరేకతను గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సరికొత్త వ్యూహాలకు పదును పెట్టి ప్రజల్లోకి వెళ్లేందుకు అస్త్రాలను సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

## మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా మారితే, ఒక కుటుంబం వెలుగులోకి వస్తుందని

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఒక్కు మహిళ ఆర్థికంగా స్వతంత్రంగా మారితే, ఒక కుటుంబం వెలుగులోకి వస్తుందని, అలాంటి లక్షల కుటుంబాలకు వెలుగులు నింపుతున్నాయి మహిళా పొదుపు సహకార సంఘాలు అని జిల్లా సహకార శాఖ అధికారి ఎం వెంకటరమణ అన్నారు. కోటప్పకొండలోని జిల్లా సమాఖ్య సమావేశంలో అధ్యక్షురాలు కోయ రజని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా సహకార శాఖ అధికారి ఎం వెంకటరమణ, జిల్లా సహకార శాఖ ఆడిట్ అధికారి డి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం -2025 సందర్భంగా ఆర్థిక స్వావలంబనలో మహిళల పాత్ర,పొదుపు సంఘాలపై జరిగిన జిల్లా స్థాయి సెమినార్ లో జిల్లా సహకార శాఖ అధికారి మాట్లాడుతూ చిన్నపాటి పొదుపులతో ప్రారంభమయ్యే ఈ సంఘాలు, ఆర్థికంగా వెనుకబడి ఉన్న మహిళలకు భవిష్యత్తుపై ఆశను నింపుతున్నాయని, సహకార



సంఘాలు అనేవి సభ్యుల శ్రమ, నమ్మకం, పరస్పర సహాయంపై ఆధారపడి పనిచేస్తాయని చెప్పారు. పరస్పర సహాయక సహకార పొదుపు సంఘాల వల్ల మహిళలు తక్షణ అవసరాలను తీర్చుకునే సామర్థ్యం కలిగి, అప్పుల జాబితాలో పడకుండా ఉంటా రని, ఈ సంఘాల్లో నిర్వహించే సమావేశాల ద్వారా మహిళలు ఖర్చులు ఎలా నిర్వహించాలో, పొదుపు చేసే మార్గాలు ఏమిటో తెలుసుకుంటున్నారని, పాస్‌బుక్‌లు, లావాదేవీలు, లెక్కల నిర్వహణ వంటి సామాన్య బ్యాంకింగ్ ప్రక్రియలపై అవగాహన పెరుగుతుందని చెప్పారు. సభ్యుల మధ్య పరస్పర సానుభూతి, మానవీయ సంబంధాలు బలపడటం వల్ల సంఘం సమాజంలో స్వయం సహాయక సంఘాలు బలమైన నెట్‌వర్క్ మారాయని పేర్కొన్నారు. గ్రామ సమాఖ్య లు బలోపేతం చేయుటకు ప్రతి సంవత్సరం ఆడిట్ లు చేయించి జిల్లా కార్యాలయానికి రిటర్న్స్ ను సకాలంలో పంపవలెనని, ప్రతీ సంవత్సరం ఎన్నికలు, రొటేషన్ పద్దతి న ప్రతినిధుల ఎంపిక జరగాలనీ జిల్లా సమాఖ్య ప్రతినిధులకు తెలియజేయటం జరిగింది. జిల్లా సహకార శాఖ ఆడిట్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాఖ్యలో జరిగే లావాదేవీలను సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా సమాఖ్య ప్రతినిధులు, డి పి ఎం హనుమా నాయక్ ,ఏపిఎం లు జగజ్జీవన్, భరత్, స్త్రీ నిధి ఏ జి ఎం చిన్న బుల్లయ్య, ఎల్ సి నాగుల్ మీరావలి, జిల్లా సమాఖ్య అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక దురాచారాలను రూపు మాపిన మానవతావాది పూలే

(మొదటి పేజీ తరువాయి)

మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ నవ సమాజ స్థాపన కోసం అనాటి సమాజంలో సంఘ సంస్కరణలకు, అసమానతల తొలగించటానికి మహాత్మ జ్యోతిబా పూలే నిరంతరం కృషి చేశారన్నారు. మహాత్మ జ్యోతిభా పూలే స్ఫూర్తి తోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ లో రూ.137 కోట్లు కేటాయించటం జరిగిందన్నారు. ప్రతిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే స్ఫూర్తితో సమాజంలో కుల సంకుచిత భావను రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల పథకాలను రద్దు చేసిన గత అహంకార ప్రభుత్వంను ప్రజలు సాగనంపారన్నారు. నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే నాటి సమాజంలో సాంఘీక దురాచారాలు, అసమానతలు తొలగించటానికి, మహిళా విద్యకు కృషి చేసిన మహనీయుడు అన్నారు. నగర పాలక సంస్థ ఇన్ చార్జి మేయరు సజీలా మాట్లాడుతూ అనాటి సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమాత్వం, స్వేచ్ఛతో జీవించటానికి మహాత్మ జ్యోతిబా పూలే అలుపెరగని పోరాటం చేశారన్నారు. గౌడ కార్పోరేషన్ డైరక్టర్ శైలజ, నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ డైరక్టర్ మద్దిరాల గంగాధరరావు, వాల్మీకి, బోయ కార్పోరేషన్ డైరక్టర్ బొప్పన వెంకటేశ్వర్లు, ఏపీ మాదిగ కార్పోరేషన్ డైరక్టర్ కంభంపాటి శిరీషా, మాదిగ కో ఆపరేటివ్ సొసైటీ డైరక్టర్ సురేష్, ఏపీ టిడ్కో డైరక్టర్ నాగేశ్వరి,సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ బోర్డు సభ్యులు అంగిరేకుల వరప్రసాదు, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, బీసీ మహాజన సమితి రాష్ట్ర కన్వీనర్ వై కోటేశ్వరరావు (వైకే) , నాయి బ్రాహ్మణ జేఏసీ అధ్యక్షులు తాడికొండ నరసింహరావు, శాలివాహన సంఘం అధ్యక్షులు బసవేశ్వరరావు, వాల్మీకి, బోయ సంఘ నాయకులు బోడే నాగమణి, పూలే కళామండలి కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ అనాటి సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలనకు మహాత్మ జ్యోతిబా పూలే అవిశ్రాంతమైన పోరాటం చేశారన్నారు.సత్యసోధక సంస్థను స్థాపించి బడుగు బలహీన వర్గాలను చైతన్య పరిచారన్నారు. దేశంలో 150 సంవత్సరాల క్రితమే సమాజ అభివృద్ధిలో విద్యావంతులైన మహిళల పాత్ర కీలకమని భావించి మహాత్మ జ్యోతిబా పూలే మహిళలను విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. బీసీ కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు 400 మంది (బీసీ 200, కాపు 150, ఇబిసి 50) లబ్ధిదారులకు సబ్సిడీతో మంజూరు చేసిన రుణాలు రూ.13,08,00,000 చెక్కును శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, శాసన సభ్యులు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, నగరపాలక సంస్థ ఇన్చార్జి మేయరు సజీలా, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు అందించారు. తొలుత హిందు కళాశాల సెంటరులో మున్సిపల్ ట్రావెలర్ బంగ్లా అవరణలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి శాసన సభ్యులు గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, నగరపాలక సంస్థ ఇన్చార్జి మేయరు సజీలా, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి,బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ కే మయూరి, ఆర్డీవో శ్రీనివాసులు, రాష్ట్ర కార్పోరేషన్ డైరక్టర్లు, బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంటూరు ఎన్‌సిసి గ్రూప్ లెవెల్ బెస్ట్ క్యాడెట్ సాధించిన ఎన్ఇసి క్యాడెట్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) లో బీటెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్నా ఎన్ సిసి సీనియర్ క్యాడెట్ సి క్యూ ఎమ్ కె. హరీష్ 2024 సంవత్సరానికి గాను స్ డి కేటగిరీ లో గుంటూరు న్ సి సి గ్రూప్ లెవెల్ బెస్ట్ క్యాడెట్ అవార్డు ను సొంతం చేసుకున్నారని అని కళాశాలకు చైర్మన్ శ్రీ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు 23వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి యూనిట్ నుండి సుబేదార్ రన్వీర్ సింగ్ యాజమాన్యం, కళాశాల ప్రిన్సిపాల్ సమక్షంలో నగదు బహుమతిని చెక్ రూపంలో అందించటం జరిగింది. సెక్రటరీ శ్రీ మిట్టపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ వరుసగా రెండవసారి కళాశాల క్యాడెట్ కు గ్రూప్ లెవెల్ బెస్ట్ క్యాడెట్ అవార్డు రావటం గర్వించదగ్గ విషయం అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాడేట్లను అన్ని రంగాలలో ముందుకు ప్రోత్సహిస్తూ, కావాల్సిన శిక్షణను అందిస్తున్న కళాశాలకు ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ ఎం. రాజేష్ బాబుని అభినందించారు. ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ ఎం. రాజేష్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం మరియు గుంటూరు జిల్లాల కాడేట్స్ నిర్వహించిన రాత పరీక్ష, డ్రిల్, ఫైరింగ్, మౌఖిక పరీక్ష లలో ఉత్తమ ప్రతిభ కనపరచి బెస్ట్ క్యాడెట్ అవార్డు తో పాటు నగదు పురస్కారం సాధించిన సీ క్యూ ఎం స్ కె. హరీష్ని ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. డి. సునీల్, ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం. రాజేష్ బాబు మరియు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగాధిపతి షేక్.ఎండీ. షరీఫ్ పాల్గొన్నారు.

# వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

- రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు!
- రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మిస్తాం
- 2019లో అనేక రకాలుగా అవమానించారు,
- మంగళగిరి ప్రజలు నా గౌరవం నిలబెట్టారు.
- మంగళగిరిలో మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్
- నాలుగో రోజు మధ్యాహ్నం తాడేపల్లి మహానాడుకు చెందిన 430 మందికి ఇంటి పట్టాలు అందజేత
- నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందించిన మంత్రి లోకేష్



**మంగళగిరి మేజర్ న్యూస్:**

వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో తాడేపల్లి మహా నాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. 2019లో నేను తీసుకున్న నిర్ణయం నా జీవితాన్ని మార్చేసింది. 2019లో మంగళగిరిలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నా. నేనేంటో మీకు తెలియదు. మీ సమస్యలేంటో నాకు అర్థంకాలేదు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. దీంతో కసిగా పనిచేసి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని భావించా. ఆ విధంగానే చేశాను. ఎన్టీఆర్ సంజీవని పేరుతో ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించాను. ఇప్పటికీ కొనసాగిస్తున్నాం. మహిళలకు శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేయడంతో పాటు ఉపాధి కూడా కల్పిస్తున్నాం. మంగళగిరి ప్రీమియర్ లీగ్ ఏర్పాటుచేసి క్రీడలను ప్రోత్సహించాం. ఈ విధంగా మంగళగిరిలో 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.

**మంగళగిరి ప్రజలు నా గౌరవం నిలబెట్టారు.**

2019 నుంచి 2024 వరకు నన్ను అనేక రకాలుగా అవమానించారు. మంగళగిరిలో గెలవలేదని హేళన చేశారు. సొంత కొడుకుని గెలిపించుకోలేకపోయారని చంద్రబాబు గారిని అన్నారు. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను.. దానిపక్కన సున్నా పెట్టి 53,000 ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు మంగళగిరి ప్రజలను కోరాను. అందరికీ దిమ్మతిరిగి విధంగా 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించారు. ఈ రోజు ఇన్ని మంచి కార్యక్రమాలు మంగళగిరి ప్రజల కోసం చేస్తున్నానంటే దానికి కారణం మీరు ఇచ్చిన మెజార్టీ. మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. రెండో కేబినెట్ మీటింగ్ లోనే ఇది క్లియర్ అయింది. ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ఏడాదిలోగా పూర్తిచేస్తాం. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందిస్తాం. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. పార్క్‌లు, చెరువులు అభివృద్ధి చేస్తాం. పిల్లలు ఆడుకునేందుకు క్రికెట్ టర్ఫ్ లు, బాస్కెట్ బాల్ కోర్టులు ఏర్పాటుచేస్తాం.

**రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మిస్తాం.**

తాడేపల్లిలో హెల్త్ క్లినిక్ ఏర్పాటుచేయడం జరిగింది. ఆరోగ్యంగా ఉండాలంటే అందరం నడవాలి. గంట సేపు వ్యాయామం చేయాలి. నడవాలంటే పార్క్ లు కావాలని ఆనాడు అడిగారు. కొన్ని వార్డుల్లో పార్క్ లు నిర్మిస్తున్నాం. ఇటీవల మంగళగిరిలో ఎస్ఎల్ఎన్ పార్క్ ను ప్రారంభించాం. మరో 6 పార్క్ లు సిద్ధమవుతున్నాయి. 31 కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని ఆనాడు కోరారు. అందులో 17 భవనాలకు భూములను కూడా గుర్తించాం. రెండు భవనాల పనులు కూడా పూర్తికాబోతున్నాయి. వాటిని త్వరలోనే ప్రారంభించబోతున్నాం. మిగతా భవనాలు కూడా యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం. రూ.300 కోట్ల వ్యయంతో రీటైయినింగ్ వాల్ నిర్మించబోతున్నాం. కట్టించి అందజేసే బాధ్యత మేం తీసుకుంటాం.

**గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోలేదు.**

2019లో ఓడిపోయినప్పుడు అందరూ ఎగతాళి చేశారు. బాధ కలిగింది. ఇంత మెజార్టీ గెలిపించడంతో నా పరువును కాపాడారు. శాసనసభలో నా గౌరవం పెంచారు. కేబినెట్ లో మంగళగిరి ప్రజలకు ఏదైనా చేయాలంటే చర్చ అవసరం లేకుండానే మంజూరు చేస్తున్నారు. మా పైన బాధ్యత



పెరిగింది. దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని కోరారు. మూడు, నాలుగు దశల్లో ఇంటి పట్టాలు అందిస్తామని ఆనాడు చెప్పా. ఏడాదిలోగా బట్టలు పెట్టి మొదటి దశ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పా. 11 నెలల్లో హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. పద్ధతి ప్రకారం హామీలు నిలబెట్టుకుంటున్నాం. కొలతలు తీసేందుకు అధికారులతో కలిసి కూటమి నేతలు వచ్చారు. మీ వద్ద కప్పు కాఫీ కూడా తీసుకోలేదు. అవినీతిరహితంగా చేస్తున్నాం. గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగారు. జిరాక్స్ లకు, అర్జీలకే వేలరూపాయలు ఖర్చు చేశారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన కొలతలు తీశాం. ఆ వివరాలన్నీ వచ్చిన వెంటనే కేబినెట్ లో చర్చించి పాలసీ తీసుకువచ్చాం. ఈ నిర్ణయం వల్ల మంగళగిరి ప్రజలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి లబ్ధి చేకూరుతుంది.

**వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్**
**రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు**

వచ్చే వారం నుంచి ఇంటి పట్టాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రెండేళ్లలో పట్టాను అమ్ముకునే హక్కు కూడా మీకు వస్తుంది. దయచేసి ఎవరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మన ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. మంగళగిరిని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతున్నాం. అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. స్వచ్ఛతలో మీ సహకారం కావాలి. మీరు నన్ను పెద్దఎత్తున గౌరవించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని చెప్పారు.

---

## 12న "సైబర్ మోసాలు- జాగ్రత్తలు " అంశంపై అవగాహన సభ

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

రాజ్యాంగ చర్చా వేదిక ఆధ్వర్యంలో 12వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు 2/1 బ్రాడీపేటలోని బాలానంద కేంద్రం మీటింగ్ హాల్లో" సైబర్ మోసాలు- జాగ్రత్తలు "అనే అంశంపై అవగాహన సభ నిర్వహిస్తున్నట్టు రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రముఖహైకోర్టు న్యాయవాది సి .వి .ఎల్. ఎన్. మూర్తి ప్రసంగిస్తారన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని అవధానుల హరి ఆ ప్రకటనలో కోరారు.

## మోడల్ స్కూల్‌లో 6 తరగతి విద్యార్థుల ప్రవేశ పరీక్ష తేదీ మార్పు : ప్రిన్సిపాల్ విజయలక్ష్మి



వినుకొండ మేజర్ న్యూస్ : వినుకొండ మండలం చీకటీగల పాలంలోని మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) లో 2025-2026 విద్యా సంవత్సరమునకు 6వ తరగతిలో విద్యార్థులను చేర్చుకొ నుటకై ఏప్రిల్ 20తేదీ ఆదివారము నాడు జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పండుగ సందర్భంగా ఏప్రిల్ 21 తేదీ సోమవారం నకు మార్చబడినదని పాఠశాల ప్రిన్సిపాల్ జీ.విజయలక్ష్మి తెలియజేసారు. అందువల్ల ప్రవేశ పరీక్ష తేది మార్పుని దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు గమనించి ఏప్రిల్ 21 వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించ బడే ప్రవేశ పరీక్షకు హాజరు కాగలరని తెలియజేశారు. హాల్ టికెట్లు వెబ్ సెట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

---

## నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయండి

- యూనివర్సిటీల్లో పరిశోధనలు పెరగాలి.
- బెర్హంపూర్ బసర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆశోక్ కుమార్ గంగూలి
- ఎస్ఆర్ఎం లో ఘనంగా 8వ రీసెర్చ్ డే
- నలుగురు ప్రొఫెసర్లకు ఉత్తమ పరిశోధనా పురస్కారాలు





**మంగళగిరి మేజర్ న్యూస్:**

పరిశోధనా సామర్థ్యాలను పెంచుకుని సృజనాత్మక తతో కూడిన నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు ప్రాణం పోయాలని బెరంపూర్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్స్ (ఐసర్) డైరెక్టర్ మరియు ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ అశోక్ కుమార్ గంగూలి సూచించారు. శుక్రవారం ఉదయం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆడిటోరియంలో 'యూనివర్సిటీ 9వ రీసెర్చ్ డే సదస్సు జరిగింది. వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ క్కుమార్ ఆరోరా సదస్సుకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ప్రొఫెసర్ అశోక్ కుమార్ విద్యార్థులు, ప్రొపెసర్లనుద్దేశించి ప్రసంగించారు. బోధనతో పాటు పరిశోధనల్లోనూ విద్యార్థులకు ఆసక్తి పెరిగేలా ప్రొఫెసర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్స్ తో పాటు పరిశ్రమల సందర్శన ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. సునిశిత పరిశీలన. పట్టుదలతో పరిశోధన రంగంలో రాణించాలని సూచించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా యూనివర్సిటీలో జరుగుతున్న పరిశోధనలు, సాదించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి అశోక్ కుమార్ను నిర్వాహకులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేసాడు. రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ దాపా మాట్లాడుతూ రీసెర్చ్ నేసు పురస్కరించుకుని కిందబేజాద్ మాదిరిగా నలుగురు ప్రొఫెసర్లకు ఉత్తమ పరిశోధనా పురస్కారాలను ప్రదానం చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఉత్తమ ప్రయోగాత్మక పరిశోదన పురస్కారాన్ని డాక్టర్ మాసం పార్థ సారధికి, ఉత్తమ థియోలాటికల్ రీసెర్స్ అవార్డును డాక్టర్ ఎండూరి మురళీ క్రిష్ణకు. ఉత్తమ పారిశ్రామిక రంగ పరిశోధనా పురస్కారాన్ని డాక్టర్ దినేష్ రెడ్డికి, ఉత్తమ యువ పరిశోధక పురస్కారాన్ని డాక్టర్ హరీష్ పుప్పాలకు అందజేస్తున్నామన్నారు. అనంతరం ఆయా ప్రొఫెసర్లను వేదిక మీదకు ఆహ్వానించి ఒక్కొక్కరికీ శాలువా కప్పి, జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదు పారితోషికాన్ని అందజేశారు. పరిశోధనా పత్రాల ప్రచురణ, నాణ్యత, రీసెర్చ్ ప్రాజెక్టులు వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకుని ఆచార్డులకు ఎంపిక చేశామని డాక్టర్ రంజిత్ వివరించారు. అనంతరం 17 మంది యూజీ, పీజీ విద్యార్థులకు గోల్డు మెడల్స్, ఎడుగురికి సిల్వర్ మెడల్స్ అందజేశారు. అదేవిధంగా 10 మంది పీహెచ్ డీ విద్యార్థులకు గోల్డు మెడల్స్, ఐదుగురికి సిల్వర్ మెడల్సు. ప్రశంసా పత్రాలను అందజేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ డీ కన్వీనర్ డాక్టర్ సునీల్ చిన్నదురై, డాక్టర్ ఆయాషా తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరును స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దుకోవడానికి జిఎంసి కృషి చేయాలి

- ఎమ్మెల్యే లు నసీర్,గల్లా మాధవి, రామాంజనేయులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దుకోవడానికి జిఎంసి చేస్తున్న కృషిలో నగర ప్రముఖులు, వివిధ వ్యాపార సంస్థలు భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ షేక్ సజిలా పిలుపునిచ్చారు. శుక్రవారం తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు నగరపాలక సంస్థకు అందించిన 50 పుష్ కాట్స్ ని కమిషనర్ పులి శ్రీనివాసులు, శాసన సభ్యులు నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు జిఎం అశోక్ కుమార్ తో కలిసి ప్రజారోగ్య కార్మికులకు అందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు స్పూర్తితో గుంటూరు నగరాన్నినగర ప్రజల సహకారంతో స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుకుంటామన్నారు. నగరంలోని నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం, గార్బేజ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్రలో భాగంగా గుంటూరు నగరంలోని తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ వారిని ప్రజారోగ్య రక్షణలో కీలకమైన పారిశుధ్య మెరుగుకు అవసరమైన పుష్ కాట్స్ కావాలన్న వెంటనే అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నా రు. నగర ప్రముఖుల చేయూత ద్వారా నగరాన్ని మరింత వేగంగా అభివృద్ధి, స్వచ్ఛత కార్యక్రమాలు విరివిగా చేపడతామన్నారు. తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మాట్లాడుతూ శర వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు నగరంలో మౌలిక వసతుల కల్పనకు తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ వంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పి -4 ద్వారా గుంటూరులో కూడా అన్ని వర్గాల అభివృద్ధి దోహదపడుతుందని తెలిపారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరిన వారు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలన్న ముఖ్యమంత్రివర్యులు స్పూర్తితో రాష్ట్రంలో ఇప్పటికే అనేక మంది, సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ అందించిన పుష్ కాట్స్ గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చుకోవడానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ జనరల మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా గుంటూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగానికి పుష్ కాట్స్ అందించడం ఆనందంగా ఉందని, రానున్న కాలంలో కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

### 13న ఎస్ .హెచ్.ఓ.లో

## ఎండోక్రైనాలజీ ఉచిత వైద్య శిబిరం

**గుంటూరు మేజర్ న్యూస్ :**

సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినెల రెండవ ఆదివారం "స్పెషలిస్టులతో ఉచితవైద్య శిబిరాల "లో భాగంగా ఏప్రిల్ నెల రెండో ఆదివారం 13వ తేదీ ఎండోక్రైనాలజీ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి . సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ . హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ నందిపాటి వెంకట సందీప్ పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు డయాబెటిస్ ,థైరాయిడ్ పి.సి.ఓ.డి , మేనోపాస్ ,అధిక బరువు ,అడ్రినల్ కుషింగ్స్ డిసీస్, అవాంఛనీయ రోమములు ,పిల్లలు ఎత్తు పెరుగుదల సమస్యలు, మగవారిలో రొమ్ములు పెరుగుదల తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

## అన్నక్యాంటీన్లలో అందిస్తున్న ఆహార పదార్థాలు, సమయంపై అభిప్రాయాలు తెలుసుకోండి

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

అన్నక్యాంటీన్లలో అందిస్తున్న ఆహార పదార్థాలు, సమయంపై ప్రజలు తమ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా తెలియచేయవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం అమరావతి రోడ్డు దగ్గరలోని అన్న క్యాంటీన్ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్లలో రూ.5కే పేదలకు ఆహారం అందిస్తుందన్నారు. క్యాంటీన్ల సమయం, ఆహారంపై ప్రజల అభిప్రాయా లకు అనుగుణంగా మార్పులు చేస్తున్నారన్నారు. అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే క్యాంటీన్లలో ఉదయం 7 గంటల నుండే ఆహారం అందించేలా సమయం మార్చారన్నారు. కనుక క్యాంటీన్ కు వచ్చే ప్రజలు తమ అభిప్రాయాలను క్యాంటీన్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని పేర్కొన్నారు. క్యాంటీన్ల పర్యవేక్షణకు జిఎంసి నుండి సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించామని తెలిపారు.



## అక్రమ మధ్యమమ్మితే సహించేది లేదన్న ఎక్సైంజ్ సిఐ వెంకటేశ్వర్లు



**ఈపూరు మేజర్ న్యూస్:** ఈపూర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీల లో భాగంగా రొంపిచర్ల మండలం, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామం లోని తిరుమల వైన్స్, ఈపూరు మండలం,ఈపూరు గ్రామం లోని వీరాంజనేయ వైన్స్ లను ఆకస్మికం గా తనిఖీ చేసి, ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. దీనికి ముందుగా మద్యం దుకాణాలు లోని మద్యం ధరలను నిర్ధారించుకొనుటకు మద్యపాన వినియోగదారుల ద్వారా డెకాయ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, లేని యడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరం అని తెలిపారు. ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సర్కిల్ పరిధి లో నాటు సారాయి, అక్రమ మద్యం, మాధక ద్రవ్యాలు మొదలగు నేరముల గురించి ఎలాంటి సమాచారం వున్నా తెలుపగలరు, వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుంది.

## మద్యం మత్తులో యువకుడు వీరంగం

**బొల్లాపల్లి మేజర్ న్యూస్**



బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామంలో ఒక యువకుడు బాగా మద్యం సేవించి మద్యం మత్తులో రోడ్డుమీద పోయే వాళ్ళని దుర్భాషలాడుతూ రోడ్డుకు అడ్డంగాగా బైకు నుంచి ప్రజలను భయ పెడుతూ భయాందోళనకు గురి చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు ఈ గ్రామానికి చెందిన గణేష అనే వ్యక్తి రేమిడిచర్లలో ఆర్టీసీ బసుకు అడ్డంగా తన బైకులు ఉంచి ఉన్నాడు అదే సమయంలో అక్కడికి వచ్చిన ఆర్టీసీ డ్రైవర్ రోడ్డుకు అడ్డంగా బైక్ ఎందుకు ఆపావు అని ప్రశ్నించగా ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ బెదిరిస్తూ రోడ్డు పక్క వాళ్ళు బైకులు రోడ్డు మీద నుంచి తీయమన్నందుకు వాళ్ళ పట్ల దుర్భాషలాడుతూ నా పేరు గణేష్ నేను నా బైకు రోడ్డు మీద నుంచి తీయను ఏం ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ వాళ్ల మీదకి ఎగబడుటమే కాకుండా మీరు నన్నేం చేయలేరు రా నాకు కానిస్టేబుల్ తెలుసు అంటూ ఆ మత్తులోనే ఒక కానిస్టేబుల్ కు ఫోన్ చేశానని చెప్పి అక్కడ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాడు అక్కడున్న ఆర్టీసీ డ్రైవర్ ని ప్రశ్నించగా మాకు బొల్లాపల్లి మండలంలో ఇలా ప్రాంతాలకు బస్సులు రావాలి అంటే చాలా ఇబ్బందికరంగా ఉందని రాత్రి సమయంలో ఇలా ఆపి మమ్మల్ని ఏదైనా చేస్తే దిక్కెవరని డ్రైవర్ వాపోయారు అక్కడున్న ప్రజలను అడగగా ఇలాంటి వ్యక్తులు గతంలో కూడా తాగి పలు గొడవ లకు కారణం అయ్యాడని ఇలాంటి వాళ్ళని బయట ఉంచితే ప్రమాదక రంగా తయారవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇలాంటి వాళ్లు తగిన బుద్ధి చెప్పాలని ఇలాంటి వాళ్లకు పోలీసులు శిక్ష పడే విధంగా చూడాలని ఇంకొకసారి ఇలా మద్యం సేవించి రోడ్డు మీద పోయే వాళ్లకు ఇబ్బంది కలిగించాలి అంటే భయపడే విధంగా పోలీసులు వీళ్ళకి బుద్ధి చెప్పాలని ప్రజలు కోరుకుంటున్నారు

## లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి ఘన సన్మానం



వినుకొండ మేజర్ న్యూస్: వినుకొండ పట్టణ పురపాలక సంఘం కమిషనర్ సుభాష్ చంద్రబోస్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తంలో స్టేట్ బెస్ట్ మొదటి కమిషనర్ స్థానంలో 94.7 ప్రాపర్టీ టాక్స్ వసూలు చేసిన శుభ సందర్భంగా వారికి ఎం ఏ యు డి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ మరియు సి డి ఎం ఏ కమిషనర్ మరియు మున్సిపల్ శాఖ పొంగూరు నారాయణ మంత్రివర్యులు చేతుల మీదుగా క్యాష్ ప్రైస్ కూడా వారికి రావడం జరిగింది ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సాంప్రదాయ పద్ధతుల్లో వారికి స్వామి వారి ఆశీర్వాదం ఆలయ అర్చక స్వాములతో ఆశీర్వచనం చేయడం జరిగింది ఆలయ నిత్య అన్నదాన సేవకులు జాజులమాల్యాద్రి మాట్లాడుతూ వినుకొండ పట్టణాన్ని పరిశుభ్రంగా అదేవిధంగా స్థానిక శాసన సభ్యులు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదే శాల మేరకు గ్రీన్ వినుకొండగా పట్టణాన్ని సుందరీకారంగా చేస్తున్న సందర్భంగా వారిని ప్రత్యేకంగా దుశాలవలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ సేవకులు కనువాల. వెంకటే శ్వర్లు, అనుముల. శివకుమార్, ఏటుకూరి. కృష్ణవేణి, పిడతల. రమాదేవి, అనుముల. తారక్, నెమలి. పూరి పిచ్చయ్య, గౌరవ సేవకులు అందరూ పాల్గొనడం జరిగింది.

## డిప్యూటీ ఎంపీడీవోను సత్కరించిన పంచాయతీ కార్యదర్శులు

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :.దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో ఈ ఓ పి ఆర్ డి గా పనిచేస్తున్న కే జవహర్లాల్ నెహ్రూను ఎంపీపీ షేక్. జబీన్, ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు ,కార్యాలయ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శులు శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈఓపి ఆర్డిలను ప్రభుత్వ0 డిప్యూటీ ఎంపీడీవోలుగా పేరు మార్చుతూ జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఓపిఆర్డిగా పనిచేస్తున్న కే .జవహర్లాల్ నెహ్రూ డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందినందున ఎంపీపీ షేక్. జబీన్, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు ,ఏవో. చంద్రమోహన్ ,దుగ్గిరాల పంచా యతీ సెక్రెటరీ కె. వివేకానంద, మండలంలోని గ్రామాల పంచాయతీ కార్య దర్శులు అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించి బొకేలను అందించారు.



# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి



నరసరావుపేట: మహాత్మా జ్యోతి రావు పూలజయంతి సందర్భంగా శుక్రవారం నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు డా.చదలవాడ అరవింద బాబు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్నాడు రోడ్‌లోని జ్యోతిరావు పూల విగ్రహ నికి పల్నాడు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ కార్యాలయలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ చేతి వృత్తుల వారికి స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల చెక్కులను అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా"అరవింద బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళలుకు విద్యా అవకాశాలు కల్పించడంలో ఎనలేని కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఆదర్శమని నాటి సమాజంలో మహిళల పాఠశాలకు వెళ్లి చదువుకొని అవకాశాలు లేని సమయంలో తన భార్య సావిత్రిబాయి పూలేతో మొట్టమొదట మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలను విద్యా వికాశాలను కల్పించిన మహోన్నతమై వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు కులం మతం పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్న నాటి రోజుల్లో సమ సమాజ స్థాపనకు కృషి చేసి మానవులంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు సమాజంలో నిరక్షరాస్యత పారద్రోలి వివేకవంతులు అయినప్పుడే సమాజం అనేక రుగ్మతల నుండి బయటపడి నవసమాజ స్థాపన జరుగుతుందని నమ్మిన వ్యక్తిగా పూలే ఆదిశగా తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు నేటి సమాజం తరం ఇలాంటి మహానుభావుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని చెడు రుగ్మతల నుండి బయట పడాలని కోరారు అదే స్ఫూర్తితో రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని ఎన్నో యూనివర్సిటీలు నెలకొల్పారని స్పష్టం చేశారు వెనుకబడిన వర్గాలకు దళితులకు సంక్షేమ హాస్టలను ఏర్పాటు చేసి ఎందరోకొ చదువుకునే అవకాశాలను కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సత్తెనపల్లి:** పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో భారతీయ సామా జిక సంస్కర్త మహాత్మ శ్రీ జ్యోతి రావు పూలేకు డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ ఆఫీసు నుంచి ర్యాలీగా వెళ్లి తాలూకా సెంటర్లో పూలే విగ్రహానికి పూల మాలలతో నివాళు లర్పించారు. సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడారు. ఈ కార్య క్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ తులసి సాంబశివరావు, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు తుమ్మల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు, ఏఎంసీ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెండెం బాబురావు, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, బండి రాజ్యలక్ష్మి మల్లికార్జున రెడ్డి, లోక కళ్యాణి మాధవ, జిల్లా దివాంగుల విభాగం అధ్యక్షుడు షేక్ గోర, అనుబంధ విభాగాల బాధ్యులు నాయకులు వాకు మల్ల చెంచురెడ్డి, షేక్ జలీల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**సత్తెనపల్లి :** పట్టణంలోని కవికోకిల గుర్రం జాషువా సాహితీ సేవసంస్థ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సత్తెనపల్లి తాలూకా సెంటర్లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి సంస్థ ఉపాధ్య క్షులు ఏఎన్ఆర్ జక్కం పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది బత్తిన శ్రీనివాస్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి గుజ్జర్లపూడి సురేష్‌బాబు సంస్థ సభ్యులు గుజర్లపూడి జాన్ బాబు, కూచిపూడి కోటేశ్వరరావు,కలపాల ప్రేమ్ కుమార్, పి.ఆనంద్ భరత్, న్యాయవాదులు షేక్ జానీ కాజా వలి, గుజ్జర్లపూడి జయకుమార్, బంకా కిషోర్ బాబు, శివరామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ అధ్యక్షులు వి.వరప్రసాదరావు, కే.నాగేశ్వరరావు, పి.అంకమ్మరావు, పి వెంకటస్వామి, ఎం వెంకటేశ్వర్లు, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**గుంటూరు** : అణగారిన వర్గాల అభివృద్ధికై తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు జనసేనాని పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా హిందూ కాలేజీ కూడలిలోని అయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన నేతలు మెహబుబ్ బాషా, నండూరి స్వామి, మంత్రి లోకేష్, వీర మహిళ సరోజినీ, సాయి తదితరులు పాల్గొన్నారు.



**వినుకొండ :** పూలే చిత్రపటానికి ఘన నివాళులర్పించిన కూటమి నాయకులు సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన ఆశయాలను కొన సాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లి కార్జున రావు అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు శుక్రవారం వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో కూటమి నాయకులు జ్యోతిరావు పూలే చదవడానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, కూటమి నాయకులు కొనిజేటి నాగ శ్రీను రాయల్, శంకర్రావు శ్రీనివాసరావు, లాయర్ సైదారావు, పివి సురేష్ బాబు, పెమ్మసాని నాగేశ్వరరావు, ముంద్రు సుబ్బారావు, మురళి యాదవ్, రైతు నరేంద్ర, ఆయుబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



**దుగ్గిరాల:** దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు.పూలే చిత్ర పటానికి ఎంపీపీ షేక్ జబీన్,మాజీ ఎంపీపీ.వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కే .జవహర్లాల్ నెహ్రూ, పూలమాల లువేసి నివాళులర్పించారు. అన్నగారిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కే. జవహర్లాల్ నెహ్రూ, పరి పాలనాధికారి చంద్రమోహన్, తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు నర సింహారావు,పంచాయతీ కార్యదర్శి కె.వివేకానంద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గిరాల:** దుగ్గిరాల గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శోభాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలే చిత్రపటానికి హెచ్ఎం. ఎస్.శోభాదేవి ఉపాధ్యా యులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం పోలే చేసిన సేవలను హెచ్ఎం. ఎస్ శోభాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.






**పెదకాకాని :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహాత్మా జ్యోతి రావు పూలే 198వ, జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో ఘనంగా జరుపుకో వడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లా డుతూ 1827 ఏప్రిల్ 11 పూణే నగరంలో జన్మించిన పూలే ఉన్నత విద్య నభ్యసించారు. బాలికలు మహిళలు సమాజంలో గౌరవం పొందాలంటే విద్య ఒక్కటే మార్గమని తలంచి 1948లో బాలికల పాఠశాల ఏర్పాటుచేసి తొలి గురువుగా సావిత్రిబాయి పూలే ద్వారా వేలమంది బాలికలకు మహిళలకు విద్య నేర్పించి సమాజంలో చైతన్యాన్ని కలిగించారు. కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,మండల, గ్రామ నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పార్టీ అను బంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గుంటూరు : సమాజంలో రుగ్మతలను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాలు మహిళల హక్కుల కోసం నిరంతర పోరాటం చేసిన మహనీయుడు



మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా పేర్కొన్నారు. గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి మహిళా ఉద్యోగి ని టి. ఉషాదేవి అధ్యక్షత వహించారు. చైర్పర్సన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మహిళల హక్కుల కోసం ఆయన ఎంతో పోరాటం చేశారని తెలిపారు .సీఈఓ జ్యోతి బస్సు, డిప్యూటీ సీఎం కృష్ణ, అకౌంట్ ఆఫీసర్ శామ్యూల్ పాల్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న రుగ్మతలను తొలగించడానికి ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. పంచాయతీరాజ్ ఉద్యోగ సంఘ నాయకుడు డాక్టర్ కూచిపూడి మోహన్, ఏవో రత్నబాబులు మాట్లాడుతూ మహిళలు చదువుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి ముందుగా తన భార్యకు చదువు నేర్పించారని తెలిపారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి అతిథులు ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు



తెనాలి : దేశంలో తొలి తరం సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు స్థానిక తెనాలి తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్ర సాద్, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఫణిదపు దుర్గ మాట్లాడుతూ జ్యోతిరావు పులే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేశన కోటేశ్వరరావు,ఖుద్దూస్,అక్కిశెట్టి వేంకటేశ్వర రావు,మల్లవరపు విజయ్,కంచర్ల ఏడుకొండలు,ఆంజనేయులు,ముళ్ళపూడి వెంకట్,వసంతం అశోక్, కావేటి వేణు, పరమేశ్,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



పెదకాకాని:పెదకాకాని శాఖ గ్రంధాలయం గ్రంథాలయాధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించారని అన్నారు. నేటి యువకులు ఆ మహనీయుని అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. అనంతరం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




**నూజెండ్ల :** మండలం లోని పెద్దవరం గ్రామ పాఠశాలలో శుక్రవారం సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళి తెలిపారు. హెచ్ఎం నాగేశ్వరరావు విద్యతోనే వివక్ష దూరమవుతుందని నమ్మిన వ్యక్తి పూలే అన్నారు. స్త్రీలు సమాజానికి దూరంగా ఉన్న రోజుల్లో తన ధర్మపత్ని సావిత్రిబాయి పూలేను ప్రోత్సహించి మహిళల కొరకు పాఠశాలను స్థాపించిన మహనీయుడు పూలే అని వివరించారు. పూలే బాట అందరికీ అనుసరణీయమైనదన్నారు. విద్యతోనే అన్ని రకాలుగా గుర్తింపు పొందుతారని తెలియజేస్తూ చదువు యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు.

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : శ్రీ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్,బి బంగ్లా వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన గురజాల మాజీ శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి, డా. చింతలపూడి అశోక్ కుమార్ వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా



మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి మాట్లాడారు. ఆయన చూపెట్టిన అడుగుజాడల్లో ఇంకా ముందుకు నడుచుకుంటూ ముందుకు పోవాలి. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో త్వరలో మళ్లీ ఒక మంచి ప్రభుత్వాన్ని మూడు, నాలుగు సంవత్సరాలలో చూస్తారని తెలియజేసుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయుకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దాహం తీర్చేందుకు నగరంలో 35 చలివేంద్రాలు

## ఇంచార్జి మేయర్ షేక్ సజిల



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
వేసవిలో ప్రయాణికులకు, ప్రజలకు దాహం తీర్చేందుకు గుంటూరు నగరంలో 35 చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు గుంటూరు నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ షేక్ సజిల తెలిపారు. శుక్రవారం హిందూ కాలేజీ జంక్షన్ లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమిషనర్ పులి శ్రీనివాసులు, శాసన సభ్యులు గల్లా మాధవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా నగరానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన సెంటర్లు, బస్ స్టాండ్ ల ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి, అందులో త్రాగునీటిని అందించడానికి ఒకరు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే 35 ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని, అవసరమైతే మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మాట్లాడుతూ గుంటూరు నగరానికి ప్రతి రోజు వేల సంఖ్యలో ఇతర ప్రాంతాల నుండి వివిధ పనుల కోసం వస్తుంటారని, ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రధాన సెంటర్లలో జిఎంసి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వారికి దాహం తీర్చుకోవడానికి వీలు కల్గుతుందన్నారు. కార్యక్రమంలో డిఈఈ మధుసూదన్, ఏఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 52 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## బహుజన సమాజ్ పార్టీ డిమాండ్



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**
ఈ రోజు సామాజిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావ్ పూలే 199వ జయంతి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీ జనాభా ప్రకారం రాజ్యాధికారం దిశగా ఆయా కులాలకు 52శాతం రిజర్వేషన్ అమలు చేయాలి అని " బీసీ సమర భేరి" నిర్వహించడం జరిగింది. జనాభా ప్రాతిపదికన సగానికి పైగా ఉన్న బీసీ కులాల వారికి విద్య, వైద్య, ఉపాధి రంగాలలో 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బహజన్ సమాజ్ పార్టీ జోనల్ ఇంచార్జి ఆ ర్ జె మల్లికల్ డిమాండ్ చేశారు. అదికారం అందని ద్రాక్షగా ఉన్న బీసీ కులాల కు విద్య, వైద్య ఉపాధితో పాటుగా ఎన్నికల్లో కూడా రిజర్వేషన్ అమలు పరిచి రాజ్యాంగం అందించిన రాజ్యాంగ ఫలాలు అనుభవించేలా బీసీలను చైతన్య పరచడం ముఖ్య ఉద్దేశం అని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు తెలిపారు. తక్షణమే గత జరిపిన కులగణన లెక్కలు ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాల్సిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం బాధ్యత. బహజన రాజ్యాధికారమే బీసీల ఉన్నతి కి పరిష్కారం అని మన్యవార్ కాన్షిరాం ఏనాడో తెలిపాడని జిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావు తెలిపారు. బీసీలకు 52శాతం రిజర్వేషన్ అమలు చేయడం బీసీలకు చేసే మేలు గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భావించాలని ప్రధాన వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గుంటూరు జిల్లాలోని బీసీ కుల సంఘ నాయకులు, బీసీ సమన్వయ కమిటీ నేతలు పాల్గొన్నారు. బీసీ సంఘాలు నాయకులు బీవీ రమణయ్య, ఉగ్గం సాంబశివ రావు, సాధం సత్యనారాయణ, తోట కోటేశ్వ రరావు, జూపూడి శ్రీనివాసరావు, తాటికొండ నరసింహరావు, చీరతానగండ్ల వాసు, భగతసింగ్, నల్లపు నీలాంబరం, కమలాకుమారి, సముద్రాల కోటేశ్వరరావు బి యస్ పి నాయకులు తెనాలి ప్రకాష్. గూడవల్లి మాణికుమారి, శృంగారపాటి బాబురావు, కారు మంచి సునీల్, మన్నెపల్లి శ్యాం, చరబండిరాజు, శ్రీనివాసరావు, రవితేజ సాధిక్ తదితరులు జిల్లాలోని పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయానికి తొలిమెట్టు క్రమశిక్షణ, సమయపాలనే

## చీరాల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నాగభూషణం




**పెదకాకాని, మేజర్ న్యూస్:** క్రమశిక్షణ, సమయపాలన లేకపోతే, విద్యార్థులు లక్ష్యాలను సాధించలేరని, ఇవి రెండూ కూడా విజయానికి అడుగులు వేయడానికి సహాయపడతాయని చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నాగభూషణం అన్నారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఎకనామిక్స్ విభాగంలో సీనియర్ విద్యార్థుల వీడ్కోలు సభ శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ఎకనామిక్స్ విభాగధిపతి ఆచార్య కడిమి మధుబాబు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన వర్సిటీ ఎకనామిక్స్ పూర్వ విద్యార్థి, చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నాగభూషణం మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన వర్సిటీ ఎకనామిక్స్ విభాగంలో విద్యానభ్యసించడం గర్వించదగ్గ విషయమన్నారు. కోర్సులు పూర్తి చేసుకుని బాహ్య ప్రపంచంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులు సమాజంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ ద్వారా జరిగే చాటింగ్లో ఎన్నో అవంతరాలు ఉన్నాయని, ఏలూరు అబ్బాయి, జర్మనీ అమ్మాయి మధ్య జరిగిన చాటింగ్ వల్ల జరిగిన పరిణామాలను వివరించారు.నేరపూరితమైన అంశాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఎంచుకొని, లక్ష్యసాధన కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లినప్పుడే విజయవంతమైన జీవితం గడపగలం అని సూచించారు. సంపద, హెూదా ఇవ్వలేని గౌరవం, విలువ చదువు ద్వారా మాత్రమే లభిస్తాయన్నారు. ఎకనామిక్స్ విభాగధిపతి ఆచార్య కడిమి మధుబాబు మాట్లాడుతూ ఎకనామిక్స్ కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. ఇదే విభాగంలో చదువుకొని వివిధ పోటీ పరీక్షలకు హాజరై ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. ఇదే క్రమంలో విభాగ పూర్వ విద్యార్థి పోలీస్ విభాగంలో సిఐ గా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్న నాగభూషణం ముఖ్య అతిథిగా హాజరు కావడం గొప్ప విషయం అన్నారు. సీనియర్ ఆచార్యులు సి ఎస్ ఎన్.రాజు, అధ్యాపకులు డాక్టర్ ఏ.బాలకృష్ణ, డాక్టర్ కే. మహేంద్ర కుమార్, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ నంబూరు బాబు, డాక్టర్ క్రాపా కిషోర్ బాబు తదితరులు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### బహిరంగ వేలం ద్వారా పంచాయతీ ఆదాయం ఆరు లక్షల 80 వేల రూపాయలు.

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామపంచాయతీ పరిధిలో రైలుపేట ,హశివాలయం వద్ద గల దుకాణములకు శుక్రవారం 25 26 ,26 27 సంవత్సరంలకుగాను లీజు నిర్ణయించుటకు బహిరంగ వేలం నిర్ణయించినట్లు పంచాయతీ సెక్రటరీ కే. వివేకానంద తెలిపారు. బహిరంగ వేలం ద్వారా రానున్న రెండు సంవత్సరాల కాలంలో ఆరు లక్షల 80 వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద తెలిపారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తెనాలి, మేజర్ న్యూస్ :**
విద్యుత్ లైన్ల మరమ్మతుల మరణంగా శనివారం పట్టణ, రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కొన్ని గంటలపాటు నిలిపివేయనున్నట్లు తెనాలి డివిజనల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమత్తులు, లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు నేపథ్యంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం



**పెదకాకాని, మేజర్ న్యూస్:**
మండల పరిధిలో శనివారం విద్యుత్తు సరసరాకు అంతరాయము కలుగునని శుక్రవారం ఒక ప్రకటనలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీహెచ్. ఖాన్ తెలియజేశారని పెదకాకాని ఏఈ బ్రహ్మయ్య తెలిపారు. ఉ. గం.8:30ల నుండి గం. 12ల వరకు పెదకాకాని, వెనిగండ్ల, నంబూరు, కొప్పురావూరు, నాగార్జున నగర్, డాంగే నగర్, అగత్తవరప్పాడు, తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, ఆర్సి పాలెం, వెంకట కృష్ణాపురం, బివిపాలెం, అన్నమర్లపూడి, తంగలముడి, గొల్లమూడి కరెంటు తరపురాకు అంతరాయం కలుగునని తెలిపారు.

# ఆస్తి పన్ను వడ్డీ పై 50% రాయితీ

## - మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**
2024-2025 వరకు గల బకాయిల పై ఏక మొత్తంగా చెల్లించే ఆస్తి పన్ను వడ్డీపై 50 శాతం రాయితీ ఈ నెలాఖరు వరకు పొడిగింపు పిడుగురాళ్ళ పురపాలక సంఘం ఆస్తి, ఖాళీ స్థల పన్నుల బకాయిలు ఈ నెలాఖరు లోపు ఏక మొత్తంగా చెల్లిస్తే వడ్డీలో 50 శాతం రాయితీని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ గురువారం జిఓ.ఎంఎస్ నం.66 ని జారీ చేసిందని, పిడుగురాళ్ళ పట్టణంలోని పన్ను బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని పట్టణ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని గత మార్చి నెలలో కల్పించిందని, తిరిగి ఈ నెల (ఏప్రిల్)ల్లో కూడా నెలాఖరు వరకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కావున ప్రభుత్వం కల్పించిన ఈ సదావకాశాన్ని పట్టణ పరిధిలోని పన్ను బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆస్తి పన్నుదారులు 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆస్తి పన్నును ఏప్రిల్ 30 నాటికి ఏక మొత్తంగా చెల్లించిన వారికి ఆస్తి పన్నులో 5% రాయితీ లభిస్తుందని పట్టణ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ తెలిపారు. సెలవు దినములలో కూడా పన్నులు చెల్లించుకొనబడును.

# జొన్నాదుల మల్లేశ్వరికి రూ. 6 లక్షల ఎల్వోసీ చెక్కు అందజేత

## మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో చెక్కు అందజేసిన చేసిన నాయకులు



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి పట్టణంలోని బ్యాంకు కాలనీకి చెందిన జొన్నాదుల మల్లేశ్వరి అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులోని అర్కా హాస్పిటల్లో చికిత్స పొందుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లేశ్వరికి వైద్యం చేయించే స్తోమత లేక వారి కుంటుంబ సభ్యులు స్థానిక నాయకుల ద్వారా మంత్రి నారా లోకేష్ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ సీఎం సహాయ నిధి నుంచి మల్లేశ్వరి వైద్యానికి అవసరమైన రూ. 6,00,000 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) మంజూరు చేయించి బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేయించారు. ఈ సందర్భంగా పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్లు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యానికి పూర్తి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదల చికిత్సకు తగిన ఆర్థిక సాయంను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయిస్తూ ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, టీఎన్టియూసీ మంగళగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, పిల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 96 మందికి ఉచిత కంటి పరీక్షలు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ సాయి వృద్ధాశ్రమ సేవా సంస్థ నందు గురువారం ఉచిత కంటి వైద్య శిబిరంనిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. వీరిలో 20 మందిని ధూళిపాల లోని ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాలకు తరలించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరంలో డాక్టర్ వెంకట్, డాక్టర్ హరీష్, డాక్టర్ సురేంద్ర, డాక్టర్ మునీర్ వారి సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షలలో కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ధూళిపాళ్ల కంటి హాస్పిటల్ నందు ఉచితంగాఆపరేషన్ చేయించబడుతుందని తెలియజేశారు.

## వక్ఫ్ బిల్లు వెనక్కి తీసుకోవాలని ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో శాంతి నిరసన ర్యాలీ




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ముస్లిం లకు వ్యతిరేకంగా అమలులోకి తెచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో శుక్రవారం భారీ శాంతి నిరసన ర్యాలీ జరిగింది ఈ ర్యాలీ స్థానిక ఈద్గా గ్రౌండ్ ప్రకాష్ నగర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఫ్లైఓవర్ మీదుగా మల్లమ్మ సెంటర్, గాంధీ చౌక్, గడియారం స్తంభం సెంటర్, మున్సిపల్ కార్యాలయం మీదుగా ఆర్డిఓ కార్యాలయం వరకు కొనసాగింది. దారి పొడవున రాజ్యాంగాన్ని కాపాడాలని, హక్కులను కాపాడాలని, మతసామరస్యాన్ని కాపాడాలని, అన్ని మతాలను సమానంగా చూడాలని, నల్ల చట్టాలను రద్దు చేయాలని, వక్ఫ్ బిల్లు వెనక్కు తీసుకోవాలని, హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ పలు నినాదాలు చేశారు. ఈ శాంతి ర్యాలీ లో మౌలానా షాహిద్ రాజా, ముఫ్తీ రైస్ అహమ్మద్, రఫీ మౌలానా, మౌలాన బాసిత్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ మీరవలి, మాజీ కౌన్సిలర్లు షేక్ మస్తాన్ వలి, అబ్దుల్ గఫర్, సమైక్యా ఆంధ్ర ప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె. జిలాని మాలిక్,ఎంఐఎం మస్తాన్, కరిముల్లా, గోల్డ్ గఫర్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, పిడిఎం నాయకులు నల్లపాటి రామారావు, సిఐటియు జిల్లా నాయకురాలు శివకుమారి,సిఐటియు నరసరావుపేట డివిజన్ నాయకులు సిలార్ మసూద్, న్యాయవాదులు షరీఫ్,రజాక్,ఎల్ఐసి ఏజెంట్ ఏఓఐ యూనియన్ నరసరావుపేట అధ్యక్షులు నభి బాజీ, ఖాదర్ బాషా, చాంద్ బాషా, రహేమాన్,మాబు, రఫీ,మన్నాన్ షరీఫ్, జికె కరిముల్లా, ఖలీల్, జానీ, రబ్బాని,సమీవుల్లా, నాగూర్,నన్నేసా,షేక్ అల్లాబక్ష్ ,బాజీ, సుభాని, భాష, మరియు నరసరావుపేట నియోజకవర్గంలో ఉన్న ఆయా మసీదుల పేష్ మామ్‌లు, మౌజన్‌లు, ముఫ్తీ లు, మౌలలు, మత పెద్దలు, ముస్లిం యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర నాయకులు పాల్గొన్నారు. ర్యాలీలో ఎలాంట అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్ నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కు ముస్లిం జేఏసీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు.

# జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేటలో పల్నాడు బస్టాండ్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి కి 199వ జయంతి కార్యక్రమం లో ఘనంగా నివాళులు అర్పించిన, బీసీ సంక్షేమ సంఘం.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు శ్రీ చదలవాడ అరవింద్ బాబు పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు డిఆర్ఓ మురళి బీసీ వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శివ నాగేశ్వరావు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, మీడియాతో మాట్లాడుతూ భారతదేశపు తొలి సామాజిక ఉద్యమకారులు, సమాజంలో కులవ్యవక్షత ,,అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మరియు మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త ,శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే గారు అని దేశవ్యాప్తంగా ఏ గూగుల్ లో వెతికిన భార్యాభర్తలు ఇద్దరు సమాజం కోసం పాటుపడిన వారు చరిత్రలో ఎవరూ లేరని కేవలం పూలే దంపతులు మాత్రమే అన్నారు, జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవ, నారా చంద్రబాబునాయుడు గారు రానున్న అసెంబ్లీలో పూలే దంపతులిద్దరికీ భారతరత్న అవార్డు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపించాలని కోరినారు,పూలే గారి జయంతి ఏప్రిల్ 11వతేదీని ప్రభుత్వ అధికారిక కార్యక్రమం చేయడమే కాకుండా పూలే జయంతి రోజును సెలవు దినముగా ప్రకటించాలని కోరినారు,ఇటీవల గురజాల బ్రాహ్మణపల్లి వద్ద నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీకి శ్రీ మహాత్మ జ్యోతిరావు పేరును పెట్టాలని డిమాండ్ చేసినారు .. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగారపు గురు ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు కొల్లిపర బాలాజీ, యువజన నియోజకవర్గ అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, డాక్టర్ రాంప్రసాద్, నియోజకవర్గ నాయకులు తిరుమల కొండ నరసింహారావు,బోసు బాబు, విబ్రాపట్నం శ్రీరాములు, జంగమ సంఘం నాయకులు కోటపాటి ప్రసాదు, శేఖర్, రజక సంఘ నాయకులు దొమ్మాటి మల్లికార్జునరావు,తోరటి వేణు, కుంచాల వెంకట్రావు,గార్లపాటి ప్రసన్న, మడకా ప్రసాద్, కడియం కోటి సుబ్బారావు, నరసింహారావు,తదితర బీసీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించినారు.

### సిపిఐ ఆధ్వర్యంలో నివాళి

కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు విడనాడాలి ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై సమరసిల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ నాయకులు పిలుపు ఇచ్చారు. దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో 20వరోజు ప్రచార ఆందోళన కార్యక్రమాలు భాగం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు , ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని అదేవిధంగా కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ, రాయితీలు కల్పిస్తూ సామాన్య , మధ్యతరగతి ప్రజల పైన పెనుబారాలుమోపుతూ, విద్య వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు, దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యావన్మంది ప్రజలు రైతులు కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటకుల పైన పోరాటం నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ ,సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ,సాంసంగ్ ఎస్ కే చిన్న ,జాను సైదా, %జవ%చక్రంగౌస్, లక్ష్మీనారాయణ, శ్రీధర్, రమేషు,తదితరులు పాల్గొన్నారు

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది. అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపల్లి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | ఆర్.ధాపుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | |
| ఎం.ఏడుకొండలు సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | ఎస్.కె.రఫీ చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075 | వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| సి.హెచ్.ప్రసాద్ గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్ : 8125309319 | పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | జి.బాలాజీ తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032 | | | |

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.